# నలుపూ తెలుపూ

-యం.డి.యస్దాన్



"మమ్మీ బూచి.... మమ్మీ బూచి". అంటూ పాప పరిగెత్తుకుంటూ వచ్చి నా కాళ్ళను చుట్టుకుంది. ముందు నేను అది పిల్లలతో ఏదో ఆట ఆడుకుంటూ వచ్చిందనుకున్నాను. కానీ, దాన్ని తాకితే తెలిసింది అది భయపడి ఒణుకుతుందని - పాపను సముదాయిస్తూ ఎదురుగా చూసిన నేను కూడా భయపడిపోయాను. అక్కడ ఒక స్త్రీ నిలబడి ఉంది. నల్లగా ముఖమంతా కాలి ముడతలు పడి అసహ్యంగా ఉంది. ఆమెను చూసే పాప అంతగా భయపడిందని గ్రహించి,

"రాగిణి" అంటూ పెద్దగా పిలిచాను.

రాగిణి నా క్లోజ్‌ఫ్రెండ్... తన పాప బర్త్‌డే పార్టీ అంటూ పిలిస్తే నేనూ పాపా వచ్చాము.

ఆ స్త్రీ వైపు కోపంగా చూశాను నేను. ఆమె నాతో ఏదో చెప్పాలని ప్రయత్నిస్తుంది.

ఇంతలో రాగిణి వచ్చి "ఏమిటే ఎందుకలా అరుస్తున్నావు?" అంది.

"చూడే ఎవరెవరో లోపలకొచ్చేస్తుంటే నువ్వేం చేస్తున్నావు? పాప భయపడి ఎలా ఏడుస్తుందో చూడు".

నా మాటలు విన్న వెంటనే ఆ వికృతరూప స్త్రీ తక్షణం అక్కడి నుండి వెళ్ళి పోయింది.

రాగిణి ఆ స్త్రీ వెళ్ళిన వైపు సానుభూతిగా చూస్తూ నాతో అంది.

"నీకు తెలీ లేదుకదా... ఆమె ఎవరనుకున్నావు? మన ప్రమీల!"

"ఏమిటీ! ప్రమీలనా?"

"ఔను సుజి, ప్రమీలే. ఆమె భర్త ఆమెపై అనుమానంతో ముఖంపై యాసిడ్ పోశాడు.

రాగిణి ఇంకా ఏదో చెబుతోంది నా చెవులకు మాత్రం ఆ మాటలేవి వినిపించడం లేదు నా ఆలోచనలు కాంతికంటే వేగంగా ఏడేళ్ళు వెనక్కు వెళ్ళాయి.

* * *

విచిత్రం కాకుంటే మరేంటే ఎండిపోయిన తాటిముంజెలాంటి మంజులకు కోనసీమ

కొబ్బరిలాంటి మొగుడు దొరకడం ఏమిటీ?" వ్యంగ్యంగా అంది ప్రమీల.

"ఇందులో విచిత్రమేముందే. మేడ్‌ఫర్ ఈచ్ అదర్ లాంటి కొన్ని జంటలను మినహాయిస్తే ప్రపంచంలో పెళ్లిళ్ళ విషయంలో ఇలాగే జరుగుతూ ఉంటాయి.

నల్లగా ఉన్నవారికి తెల్లనివారు, పొడుగైన వారికి పొట్టివారూ సన్నగా ఉన్నవారికి లావుగా ఉన్నవారూ, బాగా చదువుకున్నవారికీ బొత్తిగా చదువురాని వ్యక్తులే జీవిత భాగస్వాములుగా దొరుకుతుంటారు.

"ఇది విచిత్రమేమీ కాదు. ఆ సృష్టికర్త చేస్తున్న మాయ" వేదాంత ధోరణిలో అంది రాగిణి.

అప్పటి వరకూ మౌనంగా ఉన్న నేను కల్పించుకుని "ఆపండీ మన మంజుకు అంత మంచి భర్త దొరుకుతున్నందుకు హర్షించాల్సింది పోయి దాన్ని ఎగతాళి చేస్తున్నారా? మీరేం స్నేహితులే" కోపంగా అన్నాను.

"మేము మంజును ఎగతాళి చేయడంలేదు. దాని హబ్బీ మీద జాలి పడుతున్నాము" అంది ప్రమీల.

అదేదో పెద్ద జోకైనట్టు అక్కడున్న వాళ్ళందరూ పెద్దగా నవ్వేశారు.

వారిపై పీకలదాకా కోపం వచ్చింది నాకు. అందరమూ క్లాస్‌మేట్స్‌మే. అందరి చదువులూ ఈ సమ్మర్ హాలీడేస్‌తో పూర్తయినాయి. మా బ్యాచ్‌లూ కుమారి నుంచి శ్రీమతిగా మారుతున్న తొలి వ్యక్తి మంజులే.

ప్రమీల అన్నట్టు మంజుల మరీ అంత వికారంగా ఏమీ ఉండదు. కాస్త నలుపైనా కళగల ముఖమే. చక్రాల్లాంటి కళ్ళు అనలేము కానీ చిన్నవైనా ఆ కళ్ళలో కొండంత ఆత్మవిశ్వాసం కనిపిస్తుంటుంది.

నవ్వితే ముత్యాలు రాలేటటువంటి నవ్వు కాకపోయినా కల్మషం లేని ఆమె ముఖం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అలాంటి మంజుల గురించి వీళ్ళు ఇలా వాగుతుంటే వినలేక వచ్చేశాను.

నేను ఒకటే ఆలోచిస్తున్నాను. మా అందరిలో అందగత్తె (మానసికంగా కాదు) అయిన ప్రమీలకు ఎలాంటి భర్త లభిస్తాడో?

* * *

మంజుల పెళ్లి జరిగిన వారం తరువాత నా పెళ్లి చూపులు జరిగాయి. ఇరువర్గాలూ సమ్మతించడంతో మరో నెల తరువాత నా పెళ్ళి మురళీధర్‌తో జరిగింది.

తొలిరాత్రి తడబడుతూ కార్యం గదిలోకి ప్రవేశించాను. అసలే డిసెంబరు నెల చలి. ఈ టెన్షన్ వల్ల మరింతగా ఒణుకుతున్నాను.

పున్నమి చంద్రుడిలా తెల్ల లాల్చీ పంచెతో ఉన్న ఆయనొచ్చి నా చేతులు పట్టుకుని మంచం వద్దకు నడిపించుకెళ్ళి కూర్చోబెట్టారు. తను నా పక్కన కూర్చొని నా అరచేతి మీద పండిన గోరింటాకు వైపు మురిపెంగా చూస్తూ "థేంక్స్" అన్నారు.

నేను అర్థం కానట్టు ముఖం పెట్టి "ఎందుకూ" అన్నాను.

ఆయన నా కళ్ళల్లోకి సూటిగా చూస్తూ "నేను నల్లగా ఉన్నా మీరు నన్ను పెళ్లిచేసుకున్నందుకు" అమాయకంగా అన్నారు.

ఫక్కున నవ్వాను నేను.

"ఎందుకలా నవ్వుతున్నారు?"

"రెండు విచిత్రాలు జరిగాయి!"

"ఏమిటవీ?"

"ఒకటి, నన్ను మీరు 'మీరు' అంటూ బహువచనంతో సంబోధించడం, రెండు మీ రంగుకీ మన పెళ్లికీ ముడిపెట్టడం".

నా చేతిని సున్నితంగా పట్టుకొని అన్నారాయన "భార్యా భర్తల మధ్య ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ అనే వివక్ష ఉండకూడదు. అందుకని మీరు నాకు ఇచ్చే గౌరవం నేనూ మీకు ఇస్తాను.

ఇక రెండోది ఏమిటంటే ప్రతి అమ్మాయీ తన అందానికి తగ్గ వ్యక్తి తనకు భర్తగా లభించాలని కోరుకుంటుంది. అది అతిశయం కాదు, సహజం. కాని మీరు అందుకు భిన్నంగా నాతో పెళ్లికి అంగీకరించారంటే ఐయామ్ సో లక్కీ!"

"ఎదుటి వ్యక్తి మనకు ఇచ్చే గౌరవం మనమూ అతనికి ఇవ్వాలన్న సిద్ధాంతాన్ని భార్యభర్తలకు వర్తించాలన్న మీ ఆలోచనలను నేను అభినందిస్తున్నాను కానీ, అమ్మాయిలు తనకంటే అందమైన వ్యక్తే తమకు భర్తగా లభించాలని కోరుకుంటారన్న మీ ఆలోచన మాత్రం సరి కాదు. బాహ్యసౌందర్యానికంటే అంతఃసౌందర్యానికే ఆడపిల్లలు ఓటు వేస్తారు".

"అందరూ మీలా విశాల దృక్పథంతో ఆలోచించరుగా".


నేను చిన్నగా నవ్వాను.

ఆయన నావైపు అదోలా చూశారు. ఆ



### తెలివంటే అదే మరి

ఫర్దీన్‌కి అమృతాతో లింకున్నదన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే తాజాగా రహీన్‌తో లింకు పెట్టుకోవడం అది గోరింతలు కొండంతలై గుప్పుమనడం జరిగిపోయింది. అయితే ఫర్దీన్ మాత్రం తెలివిగా నా కెవరితోనూ లింకులు లేవు. అలాగని ఫ్రెండ్షిప్స్ పోలేదు అంటూ రహీన్ సమేతంగా ఫంక్షను ఎరేంజ్ చేశాడు. (దీన్నేమనుకోవాలి?)



చూపుతో ఎందుకో నాకు సిగ్గు ముంచుకొచ్చింది తలవంచుకుని -

"మీకు ఇన్ఫిరియార్టీ కాంప్లెక్స్ ఎక్కువనుకుంటాను" అన్నాను.

"అవును. అనుభవాలు మనుషులకు వివిధ కాంప్లెక్సులకు గురి చేస్తుంటాయి. మన పెళ్లికి కొద్ది నెలల క్రితం జరిగిన ఒక సంఘటన నాతో ఇన్ఫిరియార్టీని పెంచింది.

నేను ఆసక్తిగా ఆయన వైపు చూశాను.

ఆయన చెప్పుకుపోతున్నారు.

"మన పెళ్లి చూపులకంటే ముందు నేను మరో పెళ్లి చూపులకని వెళ్ళాను. అక్కడ ఆ పెళ్ళి కుమార్తె నన్ను అందరి ముందు అవమానించింది. నల్ల తుమ్మ చెట్టులాగున్న నీకు మల్లె పందిరిలాంటి భార్య కావాల్సొచ్చిందా అంటూ నిలదీసింది. నేను ఆమెకు సారీ చెప్పి వచ్చేశాను."

ఆయన చెబుతున్నది నేను ఆశ్చర్యంగా వింటున్నాను.

"విచిత్రం ఏమిటంటే ఆ అమ్మాయి మన పెళ్లికి వచ్చింది".

"మన పెళ్లికా? ఎవరదీ?" కుతూహలంగా అడిగాను.

"పేరేమిటో తెలీదుకానీ పింక్ కలర్ టీషర్టు పైన బ్లూ జీన్స్‌తో వచ్చిందే ఆ అమ్మాయే".

"ప్రమీల" ఠక్కున అన్నాను నేను.

"ఆమె మీ ఫ్రెండా?"

"అది నా ఫ్రెండని చెప్పుకోడానికి నేను సిగ్గుపడుతున్నాను. అది మనిషిలో అందానికి తప్ప గుణానికి ప్రాధాన్యత ఇవ్వదు. తన ప్రవర్తనతో అందరినీ బాధించడమే తన లక్ష్యంగా పెట్టుకుంది. అది తుంటరి తనమని సంబరపడుతోంది కానీ తన తప్పును మాత్రం గ్రహించట్లేదు. దాన్ని ఏం చేసినా పాపం లేదు" ఆవేశంగా అన్నాను నేను.

నా మాటలు విని చిన్నగా నవ్వారాయన. నిజం చెప్పొద్దూ సమ్మోహనంగా ఉందతని చిరునవ్వు! మగాళ్ళు అంత అందంగా నవ్వగలరని ఆ క్షణమే తెలిసింది నాకు.

"ఒక్కొక్కరి మనస్తత్వం ఒక్కోరకంగా ఉంటుంది. ఎవరి ఇష్టాయిష్టాలు వారివి. వారి ప్రవర్తన మనకు నచ్చకపోతే ఊరుకోవాలి కానీ ఖండించకూడదు. అలా చేస్తే వారిని బాధ పెట్టిన వారమౌతాము" శాంతంగా అన్నారాయన.

"మిమ్మల్ని అంతగా అవమానించిన దాన్ని, బాధ పెట్టకూడదంటున్నారేమిటి. మీరు కనక దానికి సారీ చెప్పి వచ్చారు. నేనైతేనా అది జన్మలో మరచిపోని విధంగా బుద్ధి చెప్పి వచ్చేదాన్ని."

వెన్నెల్లాంటి అదే చిరునవ్వుతో నావైపు చూస్తూ అన్నారాయన. "పరిపక్వత చెందని మనసుతో ఆ అమ్మాయి నన్నేదో అనిందని నేనూ ఆమెను అంటే ఆమెకూ నాకూ తేడు ఏమున్నట్టు".

ఆయనవైపు విస్మయంగా చూశాను నేను. నాకిప్పుడు ఒక్కటే అనిపిస్తోంది. ప్రమీల ఆయన నలుపుని కారణంగా చూపి తన మూర్ఖత్వంతో ఒక మహత్తర మానవతావాదికి జీవిత భాగస్వామినయ్యే అదృష్టాన్ని పోగొట్టుకుంది!

* * *

చూస్తూండగానే మా పెళ్లై రెండేళ్ళు గడిచిపోయాయి. మా ప్రేమకు ప్రతిరూపంగా పాపను ప్రసవించాను. పాపను చూసేందుకు నా స్నేహితురాలందరూ వచ్చారు.

వాళ్ళతో ప్రమీల కూడా వచ్చింది. అప్పటికి మా బ్యాచ్‌లో కుమారిగా మిగిలి ఉన్న ఏకైక వ్యక్తి ప్రమీలే.

పాపను చూస్తూనే "ఏమిటే నీకు కర్రిముండ పుట్టింది" అంది ప్రమీల.

ఆ క్షణంలో నాకొచ్చినంత కోపం జీవితంలో ఎప్పుడూ రాలేదు! అది హాస్పిటల్ కాకుంటే నేనం చేసేదాన్నో.

"నీనాగుప్తాకు కింగ్ రిచర్డ్స్‌కు పుట్టిన పాప లాగుందే. ఏం పేరు పెట్టాలనుకుంటున్నావు? నీలిమా కానీ నీలవేణి కానీ పెట్టు" అంటూ పెద్దగా నవ్వేసింది ప్రమీల.

నాలో నిగ్రహశక్తి నశించింది. అప్పుడే పుట్టిన పసికందు అని అయినా చూడకుండా అది ఇలా వాగుతుంటే దాన్ని ఏమనాలో నాకు అర్థం కాలేదు.

"ప్రమీలా దేవుడనేవాడు ఉంటే నీ జీవితంలో ఎలాంటిరోజు వస్తుందంటే నువ్వు ఇన్ని రోజులుగా ఎంత మందిని నలుపుకీ తెలుపుకీ తేడాలు చూపి ఏడిపిస్తున్నావో అంతకు అంత ఏడుస్తావు" కసిగా అన్నాను.


నా మాటలను కానీ కోపాన్ని కానీ అది ఏమాత్రం పట్టించుకోలేదు. తన ధోరణిలో వాగుతునే ఉంది.

దాని వైపు చూడాలన్నా అసహ్యం అనిపిస్తోంది. అందుకే మౌనంగా ఉండిపోయాను నేను. కొద్ది సేపు తరువాత వాళ్ళు వెళ్లిపోయారు. ఇక జన్మలో దాని ముఖం చూడకూడదనుకున్నాను.

* * *

కొద్ది రోజుల తరువాత తన పెళ్లంటూ ప్రమీల శుభలేఖలతో వచ్చింది. బయటి నుంచే అది రావడం గమనించిన నేను, వెంటనే లోపలికి వెళ్లి ఆయన్తో అన్నాను "అది వస్తుంది కానీ నేను ఇంట్లో లేనని చెప్పండి" అంటూ లోపలకు వెళ్లిపోయాను.

ఆయన చేతికి వెడ్డింగ్ కార్డు ఇచ్చి వెళ్లింది.



## 'కొండపల్లి' కన్నుమూత

పీపుల్స్‌వార్ మాజీ నాయకుడు కొండపల్లి సీతారామయ్య(87) ఏప్రిల్ 12వ తేదీన విజయవాడలో మరణించారు. ఈయన గత నాలుగేళ్ళుగా పార్కిన్‌సన్స్, అల్జీమర్స్, గుండెకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారు. చండ్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్యలతో పాటు చాలా కాలం కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాల్గొన్న సీతారామయ్యకు ఉద్యమ నిర్మాతల్లో ఒకరుగా పేరుంది. 1967లో ఆయన నక్సల్‌బరీ ఉద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. 1979-80లో సి.పి.ఐ(ఎం.ఎల్) నుంచి విడిపోయి పీపుల్స్‌వార్ గ్రూపును స్థాపించారు. ఆయన నమ్మిన సిద్ధాంతాలకనుగుణంగా అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. 1995లో జైల్లో వున్న సీతారామయ్య ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమైంది. ఆయన మీద వున్న కేసులు కోర్టులో వీగిపోవడంతో అప్పటి నుంచి ఆయన విజయవాడలో ఉంటున్నారు. ఆయనకు భార్య, కుమార్తె వున్నారు. ఈయన కుమారుడు అత్యవసర సమయంలో జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. *(ఒ.వి)*

ఆయన పెళ్లికి వెళ్దామన్నారు కానీ నేను మాత్రం రానని తేల్చి చెప్పేశాను.

మళ్ళీ ఎప్పుడో రాగిణి కనబడినప్పుడు మాటల సందర్భంలో చెప్పింది.

ప్రమీల తన టేస్టుకు తగ్గట్టే చాలా అందమైన వ్యక్తిని పెళ్ళాడిందని.

ప్రమీల పేరు చెబితేనే నాకు తెలీకుండానే నేను ఆవేశపడిపోతున్నాను. అందుకే దాని గురించి

*(71వ పేజీ చూడండి)*

పట్టించుకోలేదు నేను. కానీ

అప్పుడప్పుడు మీ పాత ఫ్రెండ్స్‌ను కలుసుకున్నప్పుడు, మంచీ చెడ్డా మాట్లాడుకుంటున్నప్పుడు ఎవరో ఒకరు ప్రమీల గురించి ప్రస్తావించేవారు.


ఆమె భర్త వ్యసనపరుడని, ప్రమీలను సతాయిస్తున్నాడని అనుమానం కూడా ఎక్కువని ఎక్కడకు పంపడనీ, ఇంకా చాలా విషయాలు చెప్పేవాళ్ళు.

దాని పాపాలకు సరైన శిక్ష పడిందిలే అనుకునేదాన్ని నేను. కానీ ఇప్పుడు ప్రమీలను ఈ స్థితిలో చూశాకా ఆమెపై నాకున్న ద్వేషం జాలిగా మారింది.

"మమ్మీ" అంటూ పిలవడంతో ఆలోచనల నుంచి తేరుకుని వెంటనే ప్రమీల కోసం వెతికాను. ఎక్కడా కనిపించక పోవడంతో రాగిణిని అడిగాను.

వెళ్ళిపోయిందని చెప్పింది.

మరుసటిరోజు నేను ఆయన్తో కలసి ప్రమీల ఉంటున్న ఇంటికి వెళ్లాము. తల్లిదండ్రులు చనిపోవడంతో ఆమె ఆ ఇంట్లో ఒంటరిగా ఉంటున్నట్టు రాగిణి చెప్పింది. కట్టుకున్న భర్త ఆమెపై యాసిడ్ పోసి ఎటో పారిపోయాడు. అన్నదమ్ములు పట్టించుకోక పోవడం వల్ల ప్రమీల



## అన్యాయం

*నిజంగా వేణు చాలా మంచి ఆర్టిస్ట్. ఇటీవల హనుమాన్ జంక్షన్ సినిమా సూపర్‌హిట్ అయ్యిందంటే అందుకు ప్రధానకారణం వేణు అని ప్రేక్షకులందరికీ తెలుసు. అయితే ఈ సినిమా విజయాన్ని జగపతిబాబు వైపు టైల్ చేయడం అన్యాయం అంటూ అతని అభిమానులు అంటున్నారు. అయినా అది అరణ్యరోదనే అయింది.*

*(సినీమా(య)ంటే ఇదే!)*

## నలుపూ - తెలుపూ

*(67వ పేజీ తరువాయి)*

ఒక్కతే ఉండట.

మమ్మల్ని చూసిన వెంటనే ఆమె అమితాశ్చర్యానికి గురైంది. ఆ వెంటనే ఆమె కళ్ళు వర్షించడం మొదలైనాయి. నేనెళ్ళి ఆమె భుజంపై అనునయంగా చేయివేసి "ఊర్కో ప్రమీల ఏమిటిది చిన్న పిల్లలాగ" అన్నాను.

ముడతలు పడ్డ ఆమె చెంపల మీద కన్నీరు ఎగుడుదిగుడూగా జారుతోంది. కొద్దిసేపు ఆమె మౌనంగా ఉండిపోయింది. తరువాత తేరుకొని అంది.

"ఆ రోజు నువ్వు అన్నావు గుర్తుందా సుజీ, దేవుడనేవాడు ఉంటే నేను తప్పక అంతకు అంత ఏడుస్తానని. నీ నమ్మకం నిజమైంది. దేవుడు ఉన్నాడు. అందుకే ఈ పాపాత్మురాలికి సరైన శిక్ష విధించాడు".

నేను అపరాధినిలా తలొంచుకుని అన్నాను "ప్రమీ..! నేను ఆరోజే ఆవేశంలో అలా అనేశాను కానీ నీకిలా జరగాలని కలలో కూడా అనుకోలేదు. అసలు ఇప్పటికీ ఇది నిజమని నేను నమ్మలేకపోతున్నాను."

"సుజీ నేను నిరాశావాదిని కాకపోయినా ఇప్పుడు జీవించాలన్న ఆశ నాలో ఏమాత్రం లేదు. చచ్చిపోయే ముందు మీ ఇద్దరిని క్షమించమని ప్రాధేయపడాలనుకున్నాను. అలా అడిగే అర్హత నాకు లేకున్నా క్షమించే పెద్ద మనసు మీ ఇద్దరికీ ఉందని నా నమ్మకం. మీరిద్దరూ నన్ను క్షమిస్తే నేను తృప్తిగా కన్ను మూస్తాను".

ఆ స్థితిలో ప్రమీలను ఎలా ఓదార్చాలో తెలీక నేను ఆయన వైపు చూశాను. అప్పటి వరకూ మౌనంగా ఉన్న ఆయన కల్పించుకుని -

"ప్రమీలగారు అందం మైకం లాంటిది! ఆ మైకం కమ్మినవారు తాము తప్ప మిగతా ప్రపంచమంతా వికారంగా ఉన్నట్టు భావిస్తుంటారు. కానీ ఏదోరోజు వారు తమ తప్పును తెలుసుకుంటారు. అప్పుడు ప్రపంచమెంత అందంగా ఉండేది వాళ్ళకు తెలిసి వస్తుంది. మీరు ఆ నిజాన్ని తెలుసుకొని కూడా ఇంకా నిరాశావాదాన్ని వీడకపోవడం దురదృష్టకరం.

ప్రపంచాన్ని మీరు ప్రేమించండి అది మిమ్మల్ని ప్రేమిస్తుంది. అప్పుడు జీవితం మాధుర్యం మీకు తెలిసి వస్తుంది. మీరు ఘోరమైన తప్పులేమీ చేయలేదు. పరిపక్వత చెందని మనసుతో కొందరిని బాధపెట్టారు. దానికీ మీకు జరిగిన దానికీ ఏమాత్రం సంబంధం లేదు.

ఒక మానసిక వికలాంగుడు మూర్ఖంగా మీమీద యాసిడ్ పోశాడు. దాన్ని మీరు మీ గతంతో పోల్చుకుని బాధపడుతూ చనిపోవాలనుకోవడం అవివేకం.

వర్ణ వివక్షత మీ మనసు నుంచి చెదిరిపోయింది. మీ పశ్చాత్తాపం మిమ్మల్ని పునీతుల్ని చేసింది. ఒక రకంగా చెప్పాలంటే స్వతహాగా ఎంతో పవిత్రమైన జలం ఒక్కోసారి మురికితో కలిసి మలినమవుతుంది. ఆ నీటిని వడగట్టినట్లైతే మళ్లీ అదే స్వచ్ఛమైన నీరవుతుంది. మీ విషయంలో అలాగే జరిగిందనుకోండి. జీవితంలో ఆశ అనే దృక్పథంతో ముందుకు నడవండి.

మీకు బసటగా నేనుంటాను. నా అర్ధాంగి ఉంటుంది. ఇంకా ఎందరో కొందరు ముందుకు రాక మానరు."

వేదాంతిలా చెప్పిన ఆయన వైపు చెమ్మగిల్లిన కళ్ళతోపాటు ప్రమీల అలాగే చూస్తూండిపోయింది.

* * *

నాకు చాలా ఆనందంగా ఉంది. ప్రమీల అనాధశరణాలయంలో పిల్లల ఆలనా పాలనా చూస్తూ రోజులు గడిపేస్తోంది. ఆయన ప్లాస్టిక్ సర్జరి చేయించుకోమని చెప్పినా వినలేదు. నలుపుకీ, తెలుపుకీ తేడాలు మరచిపోయాను నేను అంటోంది.

❋

## పాయసం పద్యాలు

### రొంబకంపు చెన్నై

*తళుకు బెళుకు తారలతో నిన్నా నేడు 'సున్నా'*
*మద్రాసు పాతదైంది. కంపు కొంపే డ్రైనేజీ!*
*బతుకు కాస్ట్లీ, జనం జాస్తి, పాలిట్రిక్సు మిన్న*
*ఎందుకు చెప్పబళ్ళై పోయె 'చెన్నై' ప్రిస్టేజీ!!*

### రమణకు స్మృత్యంజలి

*వేస్తే వేషం అది నటనకు భాష్యం*
*తీస్తే రాగం, అది పౌరాణిక పద్యం*
*దోస్తీ మనసు అది స్టేజికి నైవేద్యం*
*రేబాల రమణా! నీ జీవిత మొక కావ్యం!*

### ప్రజల కర్మ!

*కోట్లు పెట్టి కట్టినట్టి డ్యాములు*
*వరదొస్తే నీటిపైన పడవలు*
*మానవ మాత్రులే కాంట్రాక్టర్ స్వాములు*
*అయినా ప్రజల కర్మకెవరు బాధ్యులు ?!*

### న్యూ ఇయర్!

*సంసారం భారం బ్రతుకే ఘోరం*
*కుంపటి గాకులం, మారణమై మతం*
*రౌడీలది రాజ్యం, దారిద్ర్యం భూతం*
*ఎలా నిన్ను స్వాగతించను నేస్తం!*

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**